క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కొరిటిపాడు: విద్యుత్ 33/11కేవీ ఆటో నగర్ సబ్ స్టేషన్ పరిధిలోని గడ్డిపాడు ఫీడర్‌లో మరమ్మతుల దృష్ట్యా శనివారం సరఫరా నిలిపివేయనున్నట్లు గుంటూరు టౌన్-4 డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి.హెచ్.ఖాన్ శుక్రవారం తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట సరఫరా ఉండదని చెప్పారు. ఫీడర్ పరిధిలో గడ్డిపాడు, గణేష్ నగర్, ఏఎస్ కన్వెన్షన్, గాయత్రీ నగర్, తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు వెల్లడించారు.

కొరిటిపాడు: విద్యుత్ 11 కేవీ శివాలయం ఫీడర్‌లో మరమ్మతుల నిమిత్తం సరఫరా శనివారం నిలిపివేయనున్నట్లు గుంటూరు టౌన్-4 డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి.హెచ్.ఖాన్ శుక్రవారం తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా ఉండదని చెప్రాడు. శివాలయం, ఆంజనేయ స్వామి టెంపుల్, మార్కెట్, డీటీఆర్ చరణం వారి వీధి, అంబేద్కర్ బొమ్మ తదితర ప్రాంతాల వినియోగదారులు సహకరించాలని కోరారు.

యథావిధిగా కొల్లి శారద హోల్ సేల్ మార్కెట్

నెహ్రూనగర్: నగరంలో నగరపాలక సంస్థ కొల్లి శారద హోల్ సేల్ కూరగాయల మార్కెట్ యథావిధిగా కొనసాగుతుందని, రైతులు కేవలం ఈ మార్కెట్ లోనే కూరగాయల క్రయ, విక్రయాలు చేసుకోవాలని, నగరంలో అనుమతి లేని ప్రాంతాల్లో విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. నగరంలో జాతీయ రహదారి సర్వీస్ రోడ్లలో, అన్నపూర్ణ కాంప్లెక్స్ పరిసర ప్రాంతాల్లో నగరపాలక సంస్థ అనుమతి లేకుండా రాత్రి వేళలలో హోల్ సేల్ కూరగాయల విక్రయాలు జరుగుతున్నాయని ఫిర్యాదులు అందాయన్నారు. అనుమతి లేని హోల్ సేల్ కూరగాయల క్రయ విక్రయాలు చట్టప్రకారం నిషేధమని, రైతులు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఇప్పటికే జిల్లా పోలీస్ అధికారులకు, జాతీయ రహదారి నిర్వహణ, మార్కెటింగ్ శాఖ అధికారుల దృష్టికి ఫిర్యాదులను తీసుకెళ్లామన్నారు. రైతులను హోల్ సేల్ మార్కెట్ అంశంపై గందరగోళ ప్రకటనలు చేస్తున్న దళారులపై నగరపాలక సంస్థ వైపు నుంచి కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ జిల్లా ఉపాధ్యక్షులుగా గోపిరెడ్డి


నెహ్రూనగర్: నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులుగా బొంతు గోపి రెడ్డి నియమితుతయ్యారు. శుక్రవారం కొరిటిపాడులోని సంఘ కార్యాలయంలో రాష్ట్ర చైర్మన్ డాక్టర్ జయ శ్యామల కోటిరెడ్డి, గోపిరెడ్డికి నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా కమిటీ సోషల్ మీడియా కన్వీనర్ చెరుకూరి శ్రీనివాసరావు, సయ్యద్ యూనస్, డి సుధీర్, భవనం పుల్లారెడ్డి పాల్గొన్నారు.

తురకపాలెం బాధితులను పరామర్శించి బీజేపీ నేతలు



గుంటూరు మెడికల్: గుంటూరు రూరల్ గ్రామం తురకపాలేన్ని బీజేపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు ఆధ్వర్యంలోని బృందం శుక్రవారం సందర్శించింది. బాధిత కుటుంబాలను పరామర్శించారు. గ్రామాన్ని సందర్శించిన నేతల్లో రాష్ట్ర అధికార ప్రతినిధి దర్శనపు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శులు దేసు సత్యనారాయణ, తోట శ్రీనివాసరావు, రూరల్ మండల అధ్యక్షుడు కంచర్ల రాజేష్, మండల ప్రధాన కార్యదర్శి నీలం సాంబశివరావు, సుబ్బారావు, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు దారా అంబేద్కర్, ఉపాధ్యక్షులు సాధు రామకృష్ణ, కార్యదర్శులు నారాయణరెడ్డి, ఎం.లక్ష్మణ్ పాల్గొన్నారు.

రజక మహిళ మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి



నెహ్రూనగర్: శ్రీకాకుళం జిల్లా కొత్తవలసలో రజక మహిళ మృతికి కారుకులైన వారిని కఠినంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజక జనసేవ సంఘం ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు లాడ్జిసెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఆయన మాట్లాడుతూ కొత్తవలసలో అరసవల్లి హారమ్మపై టీడీపీ శ్రేణులు దాడి చేసి ఆమెను హతమార్చడంతో పాటు ఆమె కుటుంబ సభ్యులపై దాడి చేసి గాయపరచడం బాధాకరమని చెప్పారు. ఈ ఘటనలో బాధ్యులను కఠినంగా శిక్షించడంతో పాటు చనిపోయిన హారమ్మ కుటుంబానికి రూ.50 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గాయాలైన వారికి మెరుగైన వైద్యం కల్పించాలని ప్రభుత్వానికి విన్నవించారు. కార్యక్రమంలో బహుజన సంఘాల నాయకులు జీఆర్ భగత్‌సింగ్, వట్టికూటి సాంబయ్య, నల్లపు నీలాంబరం, విప్పర్ల ముత్తయ్య పాల్గొన్నారు.

ఘనంగా గురుపూజోత్సవం



అధ్యాపకుడు సుబ్రహ్మణ్యంను సత్కరిస్తున్న ఆక్స్‌ఫర్డ్ విట్ కళాశాల నిర్వాహకులు



భూషణం మాస్టారు దంపతులను సత్కరిస్తున్న పూర్వ విద్యార్థులు



సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటం వద్ద పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ ఉమాదేవి



ప్రిన్సిపాల్ డాక్టర్ సుందరాచారిని సన్మానిస్తున్న న్యూరాలజీ వైద్యులు



విద్యాబుద్ధులు నేర్పిన గురువును సత్కరిస్తున్న పూర్వ విద్యార్థులు



ఎండీ మున్నును సత్కరిస్తున్న ఉపాధ్యాయ బృందం



సుమేధ ఉపాధ్యాయ బృందంతో చంద్రశేఖర్‌రెడ్డి



శాంతకుమార్‌ను సత్కరిస్తున్న జనార్ధన్ రెడ్డి, సుశీల



మాట్లాడుతున్న ప్రసన్న

గుంటూరు మెడికల్: గుంటూరు వైద్య కళాశాలలో శుక్రవారం టీచర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలు వైద్య విభాగాధిపతులు, వైద్యులు, జూనియర్ వైద్యులు వేడుకల్లో పాల్గొన్నారు. వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.వి.సుందరాచారిని శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపారు. పలువురు వైద్యులు డాక్టర్ సుందరాచారి విద్యాబోధనతో తాము ఉత్తమ వైద్యులుగా విధులు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. కార్యక్రమంలో న్యూరాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ గొట్టిపాటి బిందునర్మద, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఉప్పుటూరి అరుణకుమారి, జనరల్ మెడిసిన్ రిటైర్ ప్రొఫెసర్ డాక్టర్ ఉప్పాల వీరమ్మ పాల్గొన్నారు.

జీజీహెచ్‌లో..

గుంటూరు జీజీహెచ్‌లో టీచర్స్ డే సందర్భంగా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ యశస్వి రమణకు పలువురు వైద్యులు బొకేలు అందజేసి అభినందనలు తెలిపారు. గురువుగా ఆయన చూపిన బాటలో తాము పయనిస్తున్నామని వెల్లడించారు.

ప్రభుత్వ బాలికల కళాశాలలో..

గుంటూరు ఎడ్యుకేషన్: సాంబశివపేటలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అధ్యాపక బృందాన్ని సత్కరించారు. ఈసందర్భంగా మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపాల్ బత్తుల ఉమాదేవి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ఎన్. మాధవీలత, జి.సుచరిత, అధ్యాపకులు కేఎస్ శ్రీనివాసరావు, జయషీల, అనురాధాదేవి, కె.ఆదియ్య పాల్గొన్నారు.

గురువులకు సత్కారం

గుంటూరు ఎడ్యుకేషన్: ఏటీ అగ్రహారంలోని ఎస్‌కేబీఎం నగరపాలకసంస్థ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి (1975-16 బ్యాచ్) పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు 50 ఏళ్ల అనంతరం నాడు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సత్కరించారు. శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నాటి ఉపాధ్యాయులు యేసుపాదం, భూషణం, నరసింహారావు నివాసాలకు వెళ్లి, వారిని సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల కమిటీ కన్వీనర్ ఎస్ఎం సుభానీ, వి.చంద్రశేఖర్, సీహెచ్ రామారావు, రామ్‌గోపాల్, కృష్ణమోహన్, ఆర్. శ్రీనివాస్, కాటా సాంబశివరావు పాల్గొన్నారు.

ఆక్స్‌ఫర్డ్ విట్ కళాశాలలో..

పట్నంబజారు: గుంటూరు ఆక్స్‌ఫర్డ్ విట్ కళాశాల ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్జీవో కాలనీలోని మెట్టు అంజిరెడ్డి ఫంక్షన్ హాలులో గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. మహాత్మా గాంధీ కళాశాలల వ్యవస్థాపకులు డాక్టర్ డీఏఆర్ సుబ్రహ్మణ్యంను దుశ్శాలువ, పూలమాలతో ఘనంగా సత్కరించారు. కళాశాల వ్యవస్థాపకులు రాజారెడ్డి, డీన్ మాదిరెడ్డి శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్లు ఎన్.శ్రీనివాసరావు, వైవీ రావు, అనిల్ కుమార్, సుధీర్, ప్రిన్సిపాల్స్ డానియేల్, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

స్టైమ్ స్కూల్లో..

గుంటూరు ఎడ్యుకేషన్: విద్యానగర్‌లోని స్టైమ్ స్కూల్లో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ హాజరై ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. స్కూల్ కరస్పాండెంట్ వైజేఆర్ భరత్ రెడ్డి ఉపాధ్యాయులను సత్కరించి, విద్యారంగంలో వారి నిరంతర కృషిని ప్రశంసించారు.

విలువలతో కూడిన విద్యతో సమగ్ర వికాసం

గుంటూరు ఎడ్యుకేషన్: విలువలతో కూడిన విద్యతో విద్యార్థుల్లో సమగ్ర వికాసానికి బాటలు వేయవచ్చని శ్రీపాటిబండ్ల సీతారామయ్య సీబీఎస్ఈ పాఠశాల పాలకవర్గ సభ్యుడు గింజుపల్లి వరప్రసాదరావు పేర్కొన్నారు. శుక్రవారం మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ పాటిబండ్ల విష్ణువర్ధన్, పాఠశాల వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సూర్యదేవర హనుమంతరావు, అకడమిక్ డైరెక్టర్ లేళ్ల కృష్ణవేణి, ప్రిన్సిపాల్ దోసకాయల దుర్గాశ్యామ్, ప్రైమరీ కోఆర్డినేటర్ దిల్ జహాన్, ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్ టి. శ్రీదేవి, ఇంచార్జి కె. హరి ప్రియ పాల్గొన్నారు.

విజ్ఞానంద బాలకుటీర్‌లో..

గుంటూరు ఎడ్యుకేషన్: సాయిబాబా రోడ్డులోని విజ్ఞానంద బాల కుటీర్‌లో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను సత్కరించారు. పాఠశాల డైరెక్టర్ చిన్నం సంపూర్ణ ప్రసన్న మాట్లాడారు. కార్యక్రమంలో చిన్నం సాంబశివరావు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం..

గుంటూరు ఎడ్యుకేషన్: రాజీవ్‌గాంధీనగర్‌లోని శ్రీవేంకటేశ్వర పబ్లిక్ స్కూల్లో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల డైరెక్టర్ బత్తిని మల్లికార్జునరావు పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులను సన్మానించారు.

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులది కీలక పాత్ర

గుంటూరు ఎడ్యుకేషన్: మెరుగైన సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులది కీలక పాత్ర అని సుమేధ హైస్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖరరెడ్డి అన్నారు. శుక్రవారం ఎన్జీవో కాలనీలోని సుమేధ హైస్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయ బృందాన్ని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కె.రాంబాబు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

అవగాహన సంస్థ ఆధ్వర్యంలో..

లక్ష్మీపురం: అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి, విశ్లేషకులు ఎస్.రవిబాబు పాల్గొన్నారు. ఈసందర్భంగా విశ్రాంత ప్రిన్సిపాల్ ఎస్.రవిబాబును ఘనంగా సత్కరించారు.

శ్రీపూజిత స్కూల్‌లో..

గుంటూరు ఎడ్యుకేషన్: పట్టాభిపురంలోని శ్రీపూజిత పాఠశాలలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకున్నారు. ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కంచర్ల పద్మావతి పాల్గొని ఉపాధ్యాయులను సన్మానించారు.

ఉపాధ్యాయులను సత్కరించిన పూర్వ విద్యార్థులు

గుంటూరు ఎడ్యుకేషన్: అరండల్‌పేట 16వ లైనులోని ఆర్‌సీఎం ప్రాథమిక పాఠశాలలో 50 ఏళ్ల క్రితం చదువుకున్న పూర్వ విద్యార్థులు శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నాడు విద్యాబుద్ధులను నేర్పిన గురువులను సత్కరించారు. నాటి ఉపాధ్యాయులు ఇందిర, సుశీలతోపాటు ప్రస్తుతం పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులను సత్కరించిన పూర్వ విద్యార్థులు గురువుల సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వెలగలేటి గంగాధర్, నీలం సతీష్ బాబు, బోరుగడ్డ పాల్ ప్రదీప్ కుమార్, పెనుమూడి వేణుగోపాల్, గుమ్మడి ఆనంద్ కుమార్, వెలగలేటి గంగాధర్, గోరంట్ల మధు, చిన్నం పద్మాకరు, తుమ్మేటి కృష్ణ, ఆంజనేయులు, తల్లం రమేష్, మునగ గణపతి, సుబ్రహ్మణ్యం, బట్రాజ్ కృష్ణ కిషోర్, ఎల్లంపల్లి సంతోష్ కుమార్, హెచ్ఎం విజయరాణి, సీనియర్ టీచర్ రాజేశ్వరిదేవి, షర్మిల, విద్యార్థులు పాల్గొన్నారు.

గురువులను గౌరవించుకోవడం మన బాధ్యత

గుంటూరు ఎడ్యుకేషన్: గురువులను గౌరవించుకోవడం మన బాధ్యత అని ఎస్‌బీఐ ఏటీ అగ్రహారం బ్రాంచ్ సీనియర్ మేనేజర్ వై.శాంతకుమార్ పేర్కొన్నారు. శుక్రవారం జీకేఆర్ హైస్కూల్ పట్టాభిపురం, ఏటీ అగ్రహారం క్యాంపస్‌లలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకున్నారు. పాఠశాలలోని ఉపాధ్యాయ బృందాన్ని పాఠశాల డైరెక్టర్లు జి.కొండారెడ్డి, జనార్దన్‌రెడ్డి, హెచ్ఎంలు శైలజ, సుశీల సత్కరించారు.

ఉపాధ్యాయులే కీలకం..

గుంటూరు ఎడ్యుకేషన్: విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయులే కీలకమని జైన్ హైస్కూల్ డైరెక్టర్ డాక్టర్ మహమ్మద్ మున్ను పేర్కొన్నారు. శుక్రవారం సంగడిగుంటలోని జైన్ హైస్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పి. కనకదుర్గ పాల్గొన్నారు.



ఉపాధ్యాయ బృందంతో పాటిబండ్ల విష్ణువర్ధన్, కృష్ణవేణి, దుర్గాశ్యామ్, వరప్రసాదరావు



స్టైమ్ స్కూల్‌లో ఎమ్మెల్సీ ఆలపాటి రాజాకు జ్ఞాపికను బహూకరిస్తున్న భరత్‌రెడ్డి



శ్రీవేంకటేశ్వర పబ్లిక్ స్కూల్లో ఉపాధ్యాయులతో మల్లికార్జునరావు

భక్తిశ్రద్ధలతో వినాయకుడికి పూజలు

ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి



అంబటిని సత్కరిస్తున్న కమిటీ నిర్వాహకులు



ఎమ్మెల్సీ అప్పిరెడ్డిని సత్కరిస్తున్న పందిరి నిర్వాహకులు

పట్నంబజారు: దైవారాధన.. పూజా కార్యక్రమాల్లోనే కాక ఈ జగత్తులోనే సర్వ శుభ కార్యాల ఆరంభంలో ప్రదమ పూజలందుకునే ప్రథమ నాయకుడు వినాయకుడని శాసనమండలి సభ్యులు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి చెప్పారు. అందుకే సృష్టికి మూలాధారమైన వేద వేదాంగాలు ఆయనను, 'జ్యేష్ఠ రాజం- బ్రహ్మణాం' అని ఘనంగా కీర్తించినట్లు తెలిపారు. గుంటూరులో ఘనంగా జరుగుతున్న వినాయక చవితి వేడుకలు ముగింపు దశకు చేరాయి. ఈ క్రమంలో నగరంలోని పలు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలకు ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, విఘ్ననాయకుడికి విశిష్ట పూజలు నిర్వహించారు. యంగ్ వన్స్ అసోసియేషన్ కన్వీనర్, గుంటూరు నగరపాలకసంస్థ కో ఆప్షన్ మెంబర్ ఆలా సాంబశివరావు ఆధ్వర్యంలో అరండల్‌పేట, మల్లెమూడి సతీష్ ఫ్రెండ్స్ సర్కిల్, గుంటూరు మిర్చి యార్డు మాజీ చైర్మన్ సతీష్ ఆధ్వర్యంలో స్థానిక వడ్డూరి వారి వీధి, శ్రీ కాణిపాక యూత్ ఆధ్వర్యంలో నల్లచెరువు 4వ లైను, క్లాసిక్ యూత్ ఆధ్వర్యంలో సంపత్ నగర్ రామాలయం గుడి, గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో చంద్రమౌళినగర్ తదితర ప్రాంతాల్లో అత్యంత భక్తి శ్రద్ధలతో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. అప్పిరెడ్డి మాట్లాడుతూ ఆది దంపతుల మానస పుత్రుడు, ఓంకార స్వరూపుడు, సర్వ కార్యాలను సిద్ధింపజేసే సర్వ దేవతా లక్షణ సమన్వితుడు సిద్ధి బుద్ధి వినాయకుడని పేర్కొన్నారు. కార్యక్రమంలో అరండల్‌పేట యంగ్ వన్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి యనమల పోతురాజు, కార్యదర్శి గుండిమెడ భవాని, ఉపాధ్యక్షుడు వీరంకి వెంకట రమణ, సతీష్ ఫ్రెండ్స్ సర్కిల్ పోతురాజు వెంకట్, పోతురాజు గజలక్ష్మి, శ్రీలక్ష్మి, బాజి, సుభాని, కె.సాయి, పి.సంతోష్, రోహిత్, నల్లచెరువు శ్రీ కాణిపాక యూత్ ప్రతినిధులు కె.అశోక్, చెన్నూరి రమాకాంత్, లేళ్ల హరీష్, రాము, సీతయ్య, భాను, చంద్రమౌళినగర్ గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు కె.నాగేశ్వరరావు, వి.శ్రీనివాసరావు, బి.కొండయ్య, కె.నరసింహరావు, కె.బ్రహ్మం, సంపత్‌నగర్ క్లాసిక్ యూత్ సభ్యులు రామిశెట్టి రవికుమార్, మహేష్, వినయ్, మస్తాన్‌రావు, ప్రసాద్, శ్రీకాంత్, బందారు మణికంఠ, వెంకటేశ్వరరావు, కావటి పవన్, కావటి గోపి, కార్పొరేటర్లు పాపతోటి అంబేద్కర్, డి. వంశీ, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ బత్తుల దేవానంద్, బీసీ నేత ఓర్సు శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య పాల్గొన్నారు.

చవితి పందిరిలో అంబటి ప్రత్యేక పూజలు

పట్నంబజారు: వినాయక చవితి నవరాత్రుల్లో భాగంగా వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు, పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త అంబటి రాంబాబు గుంటూరు నగరంలోని 25వ డివిజన్ ఆదర్శనగర్‌లో వైఎస్సార్ ఆదర్శనగర్ గణేష్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన చవితి వేడుకల్లో పాల్గొన్నారు. తొలుత ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అంబటి రాంబాబు మాట్లాడుతూ విఘ్నేశ్వర ఉత్సవాలను నవరాత్రులు నిర్వహించి, పేదలకు అన్న సంతర్పణ చేయటం సంతోషదాయకమన్నారు. ఆ లంబోదరుని దయతో ప్రతి ఒక్కరికి విఘ్నాలు తొలగిపోవాలని ప్రత్యేక పూజలు జరిపినట్లు తెలిపారు.

కులమతాలకతీతంగా పూజలు



నాట్య గురువు అనుశేఖర్‌ను అభినందిస్తున్న వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షురాలు నూరిఫాతిమా

గుంటూరు ఎడ్యుకేషన్: కుల మతాలకతీతంగా వినాయక చవితి నవరాత్రులను ఘనంగా జరుపుకోవడం మంచి పరిణామమని వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షురాలు, గుంటూరు తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త షేక్ నూరిఫాతిమా అన్నారు. శుక్రవారం అమరావతి రోడ్డులోని అన్నదాన సత్రం ఎదుట ది రైజింగ్ బోయ్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 11వ గణపతి మహోత్సవాల్లో భాగంగా గణేశుని విగ్రహాన్ని సందర్శించిన నూరిఫాతిమా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ చేపట్టిన పనుల్లో విఘ్నాలు లేకుండా ముందుకు సాగాలని కోరుతూ విఘ్నేశ్వరుని పూజించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈసందర్భంగా అను డ్యాన్స్ అకాడమి నాట్యకారిణుల బృందం ఇచ్చిన సాంస్కృతిక ప్రదర్శనను తిలకించిన నూరిఫాతిమా నాట్య గురువు అనుశేఖర్ దంపతులను సత్కరించారు. నాట్యకారిణుల బృందాన్ని అభినందించారు. కార్యక్రమంలో గణపతి మహోత్సవాల నిర్వాహకులు ఓలేటి అరవింద్, వసంత్, సత్య, సుబ్బు, బోడపాటి కిశోర్, అనిల్, తుమ్మేటి శ్రీను, ఏడుకొండలు, కృష్ణ, ఆదిశంకర్, కృష్ణారెడ్డి, బాలాజీ, కమేష్, మధు పాల్గొన్నారు.



స్వామివారికి 315 రకాల ప్రసాదాలు సమర్పణ

కార్యక్రమంలో బాలరెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, బ్రహ్మారెడ్డి, భాస్కర్ రెడ్డి, పవన్, హనుమకాశిరెడ్డి పాల్గొన్నారు.

ప్రత్యేక తీర్థ ప్రసాదాలతో స్వామివారికి పూజలు

నగరంపాలెం: స్థానిక కాకుమానువారితోట 3వలైనులో శ్రీఆంజనేయస్వామి గుడి వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపంలో శుక్రవారం గణనాథుడిని 315 రకాల ప్రసాదాలు సమర్పించారు. పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు హాజరై స్వామిని దర్శించుకున్నారు. స్వామి వారి తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు లింగినేడి వెంకటేశ్వర్లు, దండా రమేష్‌బాబు, కేశనశెట్టి లక్ష్మీమేఘన, చందన పాల్గొన్నారు.

పదవులు మరింత బాధ్యత పెంచుతాయి

వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు



అంబటిని సత్కరిస్తున్న అనుబంధ విభాగాల అధ్యక్షులు

పట్నంబజారు: పదవులు అనేవి ప్రతి ఒక్కరిపై మరింత బాధ్యత పెంచుతాయని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త అంబటి రాంబాబు పేర్కొన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గానికి సంబంధించి నియోజకవర్గ మైనారిటీ విభాగం, లీగల్ విభాగం అధ్యక్షులు నియమితులైన షేక్ లియాఖత్, షేక్ హన్ను శుక్రవారం సిద్ధార్థనగర్‌లోని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అంబటిని దుశ్శాలు, పుష్పగుచ్ఛంతో సత్కరించారు. ఈ సందర్భంగా అంంబటి రాంబాబు మాట్లాడుతూ పార్టీలో పదవులు వచ్చిన ప్రతి ఒక్కరూ పార్టీ పటిష్టత కోసం పాటుపడాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పరిస్థితులు, కూటమి వ్యవహరిస్తున్న తీరు ప్రతి ఒక్కరం చూస్తూనే ఉన్నామని, ఈ క్రమంలో ప్రజల పక్షాన పోరాడాలన్నారు. భవిష్యత్తులో కమిటీలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మైనారిటీ విభాగం జిల్లా అధ్యక్షుడు పఠాన్ సైదాఖాన్ పాల్గొన్నారు.

సుగాలి ప్రీతి అంశంపై వ్యాఖ్యలు దారుణం

లక్ష్మీపురం: సుగాలి ప్రీతి అంశాన్ని పరిష్కరించకుండా, ఆమె తల్లిపై అభ్యంతరకర వ్యాఖ్యలు మానుకోవాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) గుంటూరు జిల్లా కార్యదర్శి జె.నవీన్ ప్రకాష్ కోరారు. గుంటూరు జిల్లా సంఘ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. జనసేన పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు చేసిన వ్యాఖ్యలు అధికార దర్పం, సంస్కారహీనతకు నిదర్శనం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిడ్డను కోల్పోయి ఆందోళనలో ఉన్న తల్లితో కనీస మానవత్వంతో మాట్లాడాల్సింది పోయి, అవమానకరంగా ప్రవర్తించడం ఆ పార్టీ అసలు స్వరూపాన్ని బహిర్గతం చేస్తోందన్నారు. పవన్ కళ్యాణ్ కు నిజమైన చిత్తశుద్ధి ఉంటే, సుగాలి ప్రీతి విషయంలో సాక్ష్యాలు తారుమారు చేసిన వారిని కఠినంగా శిక్షించి, నిజమైన నేరస్తులను చట్టం ముందు నిలబెట్టాలి డిమాండ్ చేశారు.

పాలస్తీనాకు అండగా నిలవండి



పాలస్తీనాకు సంఘీభావం తెలుపుతున్న దృశ్యం

లక్ష్మీపురం: భారతదేశంలో కూడా గతంలో అలీన విధానాన్ని అనుసరించి పాలస్తీ నాకు అండగా ఉన్నటువంటి వారసత్వాన్ని భవిష్యత్‌లో కొనసాగించాలని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి గులాం రసూల్ అన్నారు. పాత గుంటూరు కింగ్ హోటల్ వద్ద ప్రోగ్రెసివ్ ఫోరం గుంటూరు ఆధ్వర్యంలో పాలస్తీనా సంఘీభావ శాంతియుత నిరసన కార్యక్రమం శుక్రవారం ముస్లిం సంఘాలు, వామపక్ష పార్టీల నాయకులు, ఉలెమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 22 నెలలుగా అమెరికన్ సామ్రాజ్య అండతో ఇజ్రాయిల్, పాలస్తీనా, గాజా మీద చేస్తున్న దాడులకు సుమారు 70 వేల మంది పిల్లలు మహిళలతో సహా మృతి చెందారని, లక్షలాదిమంది క్షతగాత్రులు అవడం జరిగిందన్నారు. ఆవాజ్ సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంపి చిష్టి, ముఫ్తి బాసీద్, ఆంధ్రప్రదేశ్ ముస్లిం ఐక్యవేదిక జనరల్ సెక్రెటరీ షేక్ బాజీ మాట్లాడుతూ మానవతా దృక్పథం కలిగిన ప్రతి ఒక్కరూ కూడా ప్రపంచ శాంతిని కోరుకోవాలని అలానే పాలస్తినాకు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ముఫ్తీ ఆసిఫ్, ఆవాజ్ చిష్టి, ముఫ్తీ కువి, ముఫ్తి ఆసిఫ్, సీఐటీయూ నాయకులు ముత్యాలరావు, ఎస్ఎఫ్ఐ నాయకులు యశ్వంత్ అనేక, ఆవాజ్ నాయకులు ఎండి సలీం. మహబూబ్ సుభాని పాల్గొన్నారు.

మోతీలాల్‌నగర్ నివాసుల సమస్యలను పరిష్కరించాలి



లక్ష్మీపురం: మోతీలాల్‌నగర్ జీరోలైన్ నివాసులు తమ ఇళ్లను రైల్వే అధికారులు తొలగిస్తున్న నేపథ్యంలో శుక్రవారం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యను పరిష్కరించాలంటూ అక్కడికి వచ్చిన కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌కు సీపీఐ ఆధ్వర్యంలో జంగాల అజయ్‌కుమార్ వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి, నగర కార్యదర్శి ఆకిటి అరుణ్ కుమార్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మేడా హనుమంతరావు, నగర సహాయ కార్యదర్శి రావుల అంజిబాబు, నగర కార్యవర్గ సభ్యులు విరిగినేని వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు నూతలపాటి చిన్న పాల్గొన్నారు.

మిర్చి కమీషన్ షాపులు కేటాయించండి

కొరిటిపాడు(గుంటూరు): గుంటూరు పశ్చిమ నియోజకవర్గం పరిధిలో 12 నూతన మిర్చి కమీషన్ షాపులు కేటాయించాలని ఎమ్మెల్యే గళ్ల మాధవి కోరారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర మార్కెటింగ్‌శాఖ కమిషనర్ విజయ సునీతకు లేఖ రాశారు. తాతిరెడ్డి రమాదేవితో పాటు మరో 11 మందికి మిర్చి దిగుమతి షాపుల లైసెన్సులను మంజూరు చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. జీఓ నెంబర్ 57 ప్రకారం కేటాయించాలని సూచించారు.

బ్యాంక్ అధికారుల నిర్లక్ష్యంతో ఖాతాదారుడికి రూ.2.96 లక్షలు నష్టం

లక్ష్మీపురం: బ్యాంక్ అధికారుల నిర్లక్ష్యంపై పోలీసులకు ఫిర్యాదు చేసిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు.. గుంటూరు నగరం మల్లికార్జునపేటకు చెందిన జె.గురుబ్రహ్మం కుమార్తె అమూల్యకు ముత్యాలరెడ్డి నగర్‌లోని ఎస్‌బీఐలో ఖాతా ఉంది. అయితే కొన్నేళ్ల క్రితం ఆమె ఉన్నత విద్యాభ్యాసం కోసం విదేశాలకు వెళ్లింది. ఖాతాకు లింక్ అయిన ఫోన్ నంబర్‌ను వాడటం లేదు. బ్యాంక్ ఖాతాకు లింక్ అయిన ఫోన్ నంబర్‌ను మార్చాల్సిందిగా అధికారులను అభ్యర్థించింది. పలు మార్లు బ్యాంక్ వారికి మెయిల్ ద్వారా కూడా అభ్యర్థించింది. అయితే బ్యాంక్ అధికారులు స్పందించక పోవడంతో నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ఇదిలా ఉంటే అమూల్య నంబర్ పూర్తిగా పనిచేయడం ఆగి పోయింది. తరువాత ఆ నంబర్‌ను జియో కంపెనీ వేరే వ్యక్తికి కేటాయించింది. ఆ గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ నంబర్ నుంచి వస్తున్న మెసేజ్‌లను గుర్తించి అమూల్య మెయిల్ ఐడీలను, ఆన్‌లైన్ క్రెడెంటియల్స్ ను ఉపయోగించి మార్చి మోసపూరితంగా అమూల్య ఖాతాలో ఉన్న రూ.2.96 లక్షల నగదును డ్రా చేసుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న బాధితురాలు ఆమె తండ్రి ద్వారా అరండల్‌పేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.